
మంథని రూరల్ : కాకర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టిఫిన్ పెడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్


పెద్దపల్లి కమాన్: పట్టణంలోని అమర్‌నగర్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులతో కలిసి టిఫిన్ చేస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి


కోరుట్ల రూరల్ : మాదాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థికి అల్పాహారం తినిపిస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు


జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపు జడ్పీ ఉన్నత పాఠశాలలో అల్పాహారం వడ్డిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, కలెక్టర్ యాస్మిన్ బాషా


జ్యోతినగర్(రామగుండం): 21వ డివిజన్ అంగడీబజార్‌లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం వడ్డిస్తున్న ఎమ్మెల్యే చందర్

# అల్పాహారం.. ఆరోగ్య వరం

## ఉమ్మడి జిల్లాలో అట్టహాసంగా 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' ప్రారంభం


పాఠశాలలో భోజనం చేస్తున్న చిన్నారులు

పెద్దపల్లి కమాన్/ మంథని రూరల్/ జ్యోతినగర్, అక్టోబర్ 6 : చక్కని చదువు కోసం ఉదయాన్నే విద్యార్థుల కడుపు నింపాలన్న గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొస్తున్న 'సీఎం బ్రేక్‌ఫాస్ట్'ను శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించారు. నియోజకవర్గ కేంద్రాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పాఠశాలల్లో ప్రారంభించిన అనంతరం పిల్లలకు అల్పాహారాన్ని వడ్డించడమే గాకుండా వారితో కలిసి ఆరగించారు. కరీంనగర్ రూరల్ మండలం మొగ్దుంపూర్ జడ్పీ హైస్కూల్‌లో మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. విద్యార్థులకు వడ్డించిన తర్వాత వారితో కలిసి టిఫిన్ చేశారు. హుజూరాబాద్ జడ్పీహెచ్‌ఎస్‌లో మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి, మానకొండూర్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే రసమయి బాలకిష న్, చొప్పదండి నియోజకవర్గ పరిధిలోని గంగాధర ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రారంభించారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చందోళి జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ లో మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంభించి, విద్యార్థులకు వడ్డించారు. రుచి బాగున్నదని నిర్వాహకులను ప్రశంసించారు. కోరుట్ల రూరల్ మండలం మాదాపూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జగిత్యాలలో ధరూర్ క్యాంపు జడ్పీ స్కూల్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ప్రారంభించారు. వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ జడ్పీ ఉన్నత పాఠశాలలో బీఆర్‌ఎస్ ఎమ్మె ల్యే అభ్యర్థి చెల్మెడ లక్ష్మీనర్సింహారావుతో కలిసి వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు శ్రీకారం చుట్టారు. సిరిసిల్ల నెహ్రూనగర్ జడ్పీ పాఠశాలలో కలెక్టర్ అనురాగ్ జయంతి, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావుతో కలిసి సీఎం బ్రేక్‌ఫాస్ట్‌ను ప్రారంభించారు. పెద్దపల్లి అమర్‌నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్‌తో కలిసి ప్రారంభించి, పిల్లలకు వడ్డించారు. రామగుండం బల్దియా పరిధిలోని 21వ డివిజన్ అంగడీ బజార్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మంథని మండలం కాకర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో పెద్దపల్లి జడ్పీచైర్మన్ పుట్ట మధూకర్ ప్రారంభించి, విద్యార్థులకు వడ్డించారు.

# స్వరాష్ట్రంలోనే పేదలకు న్యాయం

- వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు
- లబ్ధిదారులకు గృహలక్ష్మి, బీసీబంధు ప్రొసీడింగ్స్ పంపిణీ


వెంకట్రావుపేట లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మినరసింహారావు

మేడిపల్లి, అక్టోబర్ 6 : స్వరాష్ట్రంలోనే నిరుపేదలకు న్యాయం జరిగిందని వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు పేర్కొన్నారు. అన్నివర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు పెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని చెప్పారు. మేడిపల్లిలో శుక్రవారం ఆయన వేములవాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుతో కలిసి పర్యటించారు. లబ్ధిదారులకు గృహలక్ష్మి, బీసీ బంధు ప్రొసిడింగ్స్, బతుకమ్మ చీరలు, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు, టేకేదారులకు పింఛన్ పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. కర్ణాటకలో అధికారం కోసం కాంగ్రెస్ ఇష్టమొచ్చిన హామీలు ఇచ్చి విస్మరించిందని విమర్శించారు. కానీ, కేసీఆర్ ప్రభుత్వం నేతన్నల కడుపునింపేదుకే ₹350 కోట్లతో బతుకమ్మ చీరెల ఆర్డర్లిచ్చిందని తెలిపారు. ప్రజలు గమనించి పనిచేసే బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. గృహలక్ష్మి నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ ఇండ్ల నిర్మాణానికి సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ₹748 కోట్లతో కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పూర్తి చేసి మేడిపల్లి, కథలాపూర్ మండలాలను సస్యశ్యామలం చేయనున్నట్లు తెలిపారు. పాలనా సౌలభ్యం కోసమే భీమారం మండలంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ప్రకటించడం అదృష్టంగా భావిస్తున్నాను. 50 ఏండ్లలో జరగని అభివృద్ధి పదేండ్ల కేసీఆర్ పాలనలో జరిగిందని చెప్పారు. కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలని కోరారు. అంతకుముందు ₹10 కోట్లతో నిర్మించే 600 ఇండ్లకు ప్రొసీడింగ్స్‌ను లబ్ధిదారులకు అందజేశారు. ₹20 కోట్లతో మేడిపల్లి నుంచి గోవిందారం వరకు రోడ్డు నిర్మాణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ₹2.50 కోట్లతో నిర్మించే కుల సంఘ భవనాలకు నిధులు, 50 మంది బీడీ టేకేదార్లకు పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. 25 గ్రామాల్లోని యువకులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లనును అందజేశారు. మేడిపల్లి మండలానికి చెందిన ఐదుగురికి కల్యాణ లక్ష్మి, ఒకరికి షాదీముబారక్ చెక్కులు అందజేశారు. పోరుమల్లలో గృహలక్ష్మి కింద నిర్మించే ఇల్లుకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. గుండ్లపల్లిలో ₹28 లక్షలతో నిర్మించిన జీపీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ వొద్దినేని హరిచరణ్‌రావు, ఎంపీపీ దోన కంటి ఉమాదేవి, వైస్ ఎంపీపీ దోంతి శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, సర్పంచులు గడ్డం నారాయణరెడ్డి, ఈర్నాల సంపత్‌కుమార్, ద్యావనపెల్లి అభిలాష్, క్యాతం వరలక్ష్మి, గడ్డం నారాయణరెడ్డి, కాచర్ల సురేశ్, గాజోజి చారి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు, ఎంపీటీసీలు అంకం వినోద, మకిలి దాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదగిరి రమ్య, ఆర్బీఎస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కాటిపెల్లి శ్రీపాల్‌రెడ్డి, ఆర్బీఎస్ మండలాధ్యక్షుడు మిట్టపెల్లి భూమారెడ్డి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ మిట్టపెల్లి రమేశ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్, తహసీల్దార్ వసంత, ఏపీఎం గట్ల అశోక్ ఉన్నారు.

# మహిళా బంధు సీఎం కేసీఆర్

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- జగిత్యాలలో మహిళలకు బతుకమ్మ చీరల అందజేత


జగిత్యాలలో బతుకమ్మ చీరను అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల అర్బన్, అక్టోబరు 6: సీఎం కేసీఆర్ మహిళా బంధు అని, మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. పండుగ సందర్భంగా బతుకమ్మ చీరలు పేద, మధ్యతరగతి మహిళలకు చాలా ఉపయోగపడుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న బతుకమ్మ చీరలను శుక్రవారం ఎమ్మెల్యే మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళల కోసం తెలంగాణ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, అమ్మఒడి, కేసీఆర్ కిట్, ఆరోగ్యలక్ష్మి, న్యూట్రిషన్ కిట్, ఆరోగ్య మహిళ, గృహలక్ష్మి పథకం, డబుల్ బెడ్రూం ఇండ్లు తదితర కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మహిళలు రాష్ట్రంలో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. విద్య, వైద్యానికి రాష్ట్రంలో అధిక ప్రాధాన్యమివ్వడంతో పాటు కేసీఆర్ సారథ్యంలో ప్రజలకు భరోసా ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ అనిల్‌బాబు, కౌన్సిలర్లు క్యాదాసు నవీన్, పంబాల రామ్‌కుమార్, కూతురు రాజేశ్, పిట్ట ధర్మరాజు, బొడ్ల జగదీశ్, కోరె గంగమల్లు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు, ఉప అధ్యక్షుడు వొల్లెం మల్లేశం, నాయకులు క్యాదాసు నాగయ్య, వీరబత్తిని శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.